తేది: 08.02.2017

ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం గుడుపల్లె మండల పరిధిలోని పంచాయితీలలో నగదు రహిత లావాదేవీలపై ప్రజలకు అవగాహన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుడుపల్లె మండల పరిధిలోని గుండ్లసాగరం, అగరం, కొడతనపల్లె పంచాయితీల పరిధిలోని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 2016 నవంబర్ 8న భారతదేశ ప్రధాని తీసుకున్న నిర్ణయం ప్రకారం రూ.1000, రూ.500లు నోట్ల రద్దు కారణంగా డిసెంబర్ 31, 2016లోగా పోస్టాఫీసుల్లో, బ్యాంకుల్లో పెద్ద నోట్లను డిపాజిట్ చేసుకోవచ్చన్నారు. కానీ ఆ మొత్తాన్నంతటినీ తిరిగి వెంటనే తీసుకునేందుకు తగిన కరెన్సీ అందుబాటులో లేనందున ఏటిఎమ్‌ల ద్వారా, బ్యాంకుల ద్వారా అతి తక్కువ మొత్తం లభించడంతో తాత్కాలికంగా ప్రజలు ఇబ్బంది పడటం జరిగింది. ఈ కారణంగా భారతప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు నగదు రహిత లావాదేవీలకు ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆలోచనతో గ్రామీణ దేశం కావడం వల్ల అక్షరాస్యత తక్కువగా ఉండడం వలన ప్రజల్లో సాంకేతిక అవగాహన లేనందున వాళ్ళకు నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మండల అభివృద్ధి అధికారి బాబూరావు తెలపారు. ఇందులో భాగంగా ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గ పరిధిలో పూర్తిస్థాయిలో నగదు రహిత లావాదేవీలు జరగాలన్న ఉద్దేశంతో ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ విభాగం సహకారంతో బుధవారం నుండి శుక్రవారం వరకు మూడు రోజుల పాటు గ్రామాల్లో ఇంటింటా అవగాహన కల్పించడం జరుగుతుంది. ఇందులో భాగంగా బుధవారం గుండ్లసాగరం, అగరం, కొడతనపల్లె పంచాయితీల్లో బ్యాంకు ఖాతాలు లేని వారికి బ్యాంకు ఖాతాలు తెరుచుకోవాలని సూచించారు. ఖాతాలు ఉండే వారికి ఆధార్, మొబైల్‌తో అనుసంధానం చేయడానికి బ్యాంకు వారికి వివరాలు పంపడం, అదేవిధంగా బ్యాంకు ఖాతాలు ఉండి ఆధార్, మొబైల్‌తో అనుసంధానం అయివుండి రూపే డెబిట్ కార్డు లేనివారి వివరాలు సేకరించి బ్యాంకు వారికి పంపించడం, రూపేకార్డులు పొందిన వారికి వాటిని వినియోగించడంపై అవగాహన కల్పించడం చేశారు. మొబైల్ బ్యాంకింగ్ మరియు నెట్ బ్యాంకింగ్ వినియోగించడంపై అవగాహన కల్పించారు. నగదు రహిత లావాదేవీలపై అవగాహన దిగ్విజయం చేయాలని ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ, రిజిస్ట్రారు ఆచార్య బి.తిరుపతిరావులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.కేశవమూర్తి, డా.వన్నె గోపాల్, డా.జయలలిత, వి.కలైయరసి, తహసిల్దారు ఎస్.ఎన్.ఎల్.ఆనందకుమార్, పిఆర్ఓ డా.యం.హరికృష్ణ, విద్యార్థినీ విద్యార్థులు అవగాహన శిబిరాల్లో పాల్గొన్నారు.



